SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 15 మే 2024





## రాష్ట్రంలో ఎన్డీయే కూటమి క్లీన్ స్వీప్ చేయబోతోంది

* రాష్ట్రంలో సంపూర్ణంగా ఎన్డీయే గెలుపు పవనాలు
* శ్రీ మోదీ నాయకత్వంలో దేశం మరింత ముందుకు వెళ్లాలి
* ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని విలేకరులతో మాట్లాడిన శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: ‘ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి క్లీన్ స్విప్ చేయబోతోంది. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో.. రాబోయే ఫలితాలు ఎన్డీయే కూటమికి అనుకూలంగా వస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంద’ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారణాసి వెళ్లారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. “సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధిక స్థానాలను అటు శాసనసభ, ఇటు లోక్ సభ పరంగాను ఎన్డీయే కూటమి గెలవబోతుంది. 2014లో శ్రీ మోదీ గారు మొదటిసారి ప్రధాని అయినప్పటి నుంచి ఆయనతో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వ్యక్తిగతంగాను శ్రీ మోదీ గారు అంటే అమితమైన గౌరవం. దేశానికి ముచ్చటగా మూడోసారి శ్రీ మోదీ గారు ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం ఆయన నాయకత్వంలో మరింత ముందుకు వెళుతుందని బలంగా నమ్ముతున్నాను. ఎన్డీయే కూటమి పక్షంగా జనసేన పార్టీ తరఫున శ్రీ మోదీ గారికి మద్దతుగా, ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చాను. శ్రీ మోదీ గారు అఖండ మెజార్టీతో వారణాసిలో గెలవబోతున్నారు. ఎన్డీయే ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రజా పాలన మొదలు కాబోతోంది” అన్నారు.

## పిఠాపురంలో బాధ్యతాయుతమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తాం

* ఎంత అభివృద్ధి చేస్తాం అనేది మాకు ముఖ్యం
* మెజారిటీ ఎంత అనేది ప్రజల నిర్ణయం
* శ్రామికులు స్వేదం తుడుచుకోవడానికి వాడే “కాశీ తువ్వాలు”పై కూడా కుట్రలు చేసి విఫలమయ్యారు
* మీడియా సమావేశంలో శ్రీ కె. నాగబాబు

శతఘ్ని న్యూస్: శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం బాధ్యతాయుతమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు ప్రకటించారు. మంగళవారం పిఠాపురం గోకుల్ గ్రాండ్ హోటల్ లో జరిగిన మీడియా సమావేశంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన అధ్యక్షుల హోదాలో పొత్తు ధర్మాన్ని గెలిపించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం కోసం పర్యటించాల్సిన కారణంగా, పిఠాపురం నియోజకవర్గంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పూర్తి సమయాన్ని కేటాయించలేని తరుణంలో, కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ సభ్యులు ప్రతీ ఒక్కరూ పూర్తి బాధ్యతతో ఎన్నికల ప్రచారం కోసం సహకరించారని, పేరుపేరునా ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో జన సైనికులు, వీర మహిళలు అహర్నిశలు శ్రమించారని అన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని నిలబెట్టుకోవాలని పిఠాపురం ప్రజలు పరితపించిన తీరు సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఎంత మెజారిటీ ఆశిస్తున్నారు..? అని మీడియా ప్రతినిధులు అడిగిన దానికి శ్రీ నాగబాబు గారు స్పందిస్తూ.. గెలిచిన తరువాత ఏం చేస్తాం, ఎంత అభివృద్ధి చేస్తాం అనేది మాకు ముఖ్యం తప్ప మెజారిటీ ఎంత అనేది ప్రజల నిర్ణయమని సమాధానమిచ్చారు. శ్రామికులు స్వేదం తుడుచుకోవడానికి వాడే “కాశీ తువ్వాలు” పై కూడా వైసీపీ వారు చేసిన కుట్రలు విఫలమయ్యాయని అన్నారు. జనసేన నాయకులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ వేములపాటి అజయ్ కుమార్, శ్రీ మహేందర్ రెడ్డి, శ్రీ శంకర్ గౌడ్, శ్రీమతి గంటా స్వరూపా, శ్రీమతి కడలి ఈశ్వరి, స్థానిక నాయకులు కుమారి పిల్లా రమ్య జ్యోతి, శ్రీ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీ పిల్లా శివశంకర్, శ్రీ జవ్వాది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ వేగుళ్ల లీలాకృష్ణ అరెస్టు అప్రజాస్వామికం



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ మండపేట నియోజకవర్గం ఇంఛార్జ్ శ్రీ వేగుళ్ల లీలాకృష్ణపై తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామంటూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయంలో వైసీపీ వర్గాలు కవ్వింపు చర్యలకు పాల్పడ్డాయి. ఈ సందర్భంగా చోటు చేసుకున్న ఘర్షణను సాకుగా చూపి శ్రీ లీలాకృష్ణపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం రాజకీయ కుట్రలో భాగమే. ఈ ఘర్షణకు కారకులైన వైసీపీ ఎమ్మెల్సీ, అతని అనుచరులపై ఎటువంటి కేసు నమోదు చేయకపోవడం సందేహాలకు తావిస్తోంది. ఈ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా పోరాడతామని జనసేనాని స్పష్టం చేశారు.

## యుద్ధ ప్రాతిపదికన కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాలువల నిర్వహణ పనులపై గత అయిదేళ్లుగా దృష్టిపెట్టలేదని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో విమర్శించారు. సాగు నీటి అవసరాలు తీర్చే కాలువలు, వాటికి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలకు అవసరమైన నిర్వహణ, మరమ్మతులు వేసవి సమయంలో చేపట్టాలి. రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగిసిన తరుణంలో– మధ్యంతర ప్రభుత్వం ఈ అంశంపై జల వనరుల శాఖతో సమీక్షించాలి. ప్రభుత్వ అధికారులు కాలువలకు సంబంధించిన నిర్వహణ పనులపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో ఏ పంట కాలువ చూసినా పూడిక చేరిపోయి, తుప్పలు, తూటి కాడలు పెరిగిపోయి ఉన్నాయి. కాలువలకు నీరు వదిలినా ప్రవాహం ముందుకు వెళ్ళే పరిస్థితి లేదు. చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదు. గత యేడాది పశ్చిమ కృష్ణా డెల్టాలో పంటలు ఎండిపోవడానికి కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం కూడా ఓ కారణమయింది. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా రైతాంగం నుంచి ఈ సమస్యపైనే ఎక్కువ విజ్ఞాపనలు వచ్చాయి. జలవనరుల శాఖ యుద్ధ ప్రాతిపదికన కాలువలకీ, లాకులకు మరమ్మతులు ఈ వేసవి ముగిసేలోగా పూర్తి చేయాలి. రుతు పవనాలు ప్రవేశించేలోగా పనులు పూర్తయితేనే రైతాంగానికి మేలు జరుగుతుందని జనసేనాని స్పష్టం చేశారు.

## వై.సీ.పీ దాడులు బాధాకరం

శతఘ్ని న్యూస్: రైల్వేకోడూరు నియోజకవర్గం: చిట్వేల్ మండలంలో సోమవారం జరిగిన ఎన్నికల సమయంలో జనసేన టీడీపీ బీజేపీ ఎన్.డి.ఏ కూటమి ఏజెంట్లు ను కిడ్నప్ చేయడం, పుల్లంపేట మండలం దలవాయి పంచాయతీలో జనసేన ఏజెంట్ రాజారెడ్డని బూత్ లోపలికి వచ్చి కిడ్నప్ చేసి కొట్టి అతను తిప్పిచుకొని మళ్ళీ ఏజెంట్ గా లోపలికి వెళితే ఈ.వి.ఎంని ధ్వంసం చేసిన గంగిరెడ్డి మరియు అతని అనుచరులు తిరిగి రాజారెడ్డి ని అరెస్ట్ చేసిన పుల్లంపేట పోలీసులు పుల్లంపేట పోలీస్ స్టేషన్ కి వెళ్లి రాజారెడ్డికి ధైర్యం చెప్పి చట్టబద్ధంగా అవసరం అయితే ధర్నా చేసి ఆయనను బయకి తెస్తాము అని చెప్పారు. అలాగే చిట్వేల్ మండలం నగవరం పంచాయతీ ఎన్.డి.ఏ ఏజెంట్ కొమ్మన నగర్జునరెడ్డిని వైసీపీ చెందిన అకేపాటి సంకరరెడ్డి అతని అనుచరులు భయంకరమైన ముష్టి గుతాలతో రాళ్లతో దాడి చేసి గాయపరిచారు, అతని రాజంపేట ట్రామా కేర్ హాస్పిటల్లో పరామర్శించిన మదనపల్లె ఇంచార్జి రాయలసీమ కొకన్వినర్ రామదాసు చౌదరి, ధర్మవరం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, రైల్వేకోడూరు ఇంచార్జి తతంశెట్టి నాగేంద్ర, చిట్వేల్ మండలం అన్నసముద్రం ఏజెంట్ నక్కా సుబ్రహ్మణ్యం అనే ఎన్.డి.ఏ ఏజెంట్ ని చావబాదటం, కన్ను కోల్పోయాల కొట్టడం అతను తిరుపతి కంటి హాస్పిటల్ లో జాయిన్ కావడము జరిగింది. తిరిగి వారి మీదే కేసులు పెట్టీ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం, చాలా దౌర్జన్యం దాడులు చేయడం బాధాకరం. న్యాయం చేయాలని పోలీస్ వారికి సూచన చేయడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 15 మే 2024







## పైడి నాగేంద్రను పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గం తుని టౌన్ 17 వార్డు 136 వ పోలింగ్ బూత్ లో ఘటన. ఓటు హక్కుని వినియోగించుకుని వస్తున్న జనసైనికుడు పైడినాగేంద్ర పై వైసీపీ నాయకుల అరాచకం.. రక్తాలు వచ్చేలా మూతిపై గాయపరిచిన వైసీపీ గూండాలు.. సోమవారం వైసీపీ అరాచక శక్తులు చేసిని దాడిలో గాయపడిన జనసైనికుడు పైడి నాగేంద్రని తుని నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి అయిన సుంకర కృష్ణ వేణి,జనసేన టౌన్ నాయకులు బాలాజీ, శివ, శ్రీనివాస్, ప్రకాష్, నాగేశ్వర రావు, రాము, వీరబాబు, ప్రవీణ్ మరియు జనసైనికులు పరమర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. జనసైనికుడిపై జరిగిన దాడిని ఖండిస్తూ పోలీసువారు నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి,అరెస్టు చెయ్యాలని తుని నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున డిమాండ్ చెయ్యడం జరిగింది.

## తమ్మిరెడ్డి శివశంకర్ కి ఘన స్వాగతం



శతఘ్ని న్యూస్: విశాఖపట్నం: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సుమారు నెలరోజులుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షణ మరియు గవర్నర్ గారితో, ఎన్నికల కమిషన్తో ఎన్డీఏ కూటమి సభ్యులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఎన్నికలకు సంబంధించి ఏ సమస్య ఉన్న దాని పరిష్కార దశగా ముందుకు నడిపి జనసేన పార్టీ అభ్యర్థుల ఎన్నికలు సజావుగా సాగేట్టుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తనకు అప్పగించిన బాధ్యతను కర్తవ్యంతో విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగి విశాఖపట్నంకి విచ్చేసిన జనసేన పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ తమ్మిరెడ్డి శివశంకర్ కి శివ శంకర్ సైన్యం విశాఖపట్నం విమానశ్రయంలో ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ పీలా రామకృష్ణ పిగన్నవరం అబ్జర్వర్ విశాఖపట్నం వెస్ట్ కాన్స్టెన్సీ ముఖ్య నాయకులు పిలా రామకృష్ణ, జనసేన పార్టీ గాజువాక నాయకులు గుంటూరు నరసింహమూర్తి, నరసింహారెడ్డి, దయాకర్, పవన్, శ్రీకాంత్, జనసైనికులు.

## ఎమ్మెల్యే స్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: కొండపి నియోజకవర్గం ఎన్.డి.ఏ కూటమి జనసేన బీజేపీ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే డా డోలా బాల వీరాంజనేయ స్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన సింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఐనా బత్తిన రాజేష్ స్వామి గారిని కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు కాసుల శ్రీకాంత్, సింగరాయకొండ గ్రామ అధ్యక్షులు సయ్యద్ ఖాజా హుసేన్, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీనివాస్, మండల కార్యదర్శులు కిచ్చేం శెట్టి ప్రవీణ్ కుమార్, అనుమల శెట్టి కిరణ్ బాబు, గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైసీపీ నేతల మొహంలో ఓటమి ఛాయలు



శతఘ్ని న్యూస్: గుంటూరు: సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనటం, ఓటర్లలో ప్రభుత్వ వ్యతిరేకత క్షేత్రస్థాయిలో కనిపించడంతో వైసీపీ నేతల మొహంలో ఓటమి ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలీసులు విఫలమయ్యారంటూ వైసీపీ మంత్రులు మాట్లాడటంపై ఆయన మండిపడ్డారు.

మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ శ్రేణులు తమ నేతలపై దాడులు చేసారంటూ మొసలికన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. పల్నాడు జిల్లాలో విధ్వంసకాండకు పాల్పడింది, వాహనాలను ధ్వంసం చేసింది వైకాపా నేతలు కాదా అని ప్రశ్నించారు. ప్రజలు కూటమికి మద్దతుగా నిలవడంతో తట్టుకోలేని స్థితిలో ఎన్నికల అనంతరం కూడా కారంచెడులో టీడీపీ ఆఫీసుపై దాడి చేయటం, సీఐ పై చేయి చేసుకోవటం వైకాపా అరాచకాలకు పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఐదేళ్లు మీ అరాచాకలను, దాష్టీకాలను దుర్మార్గాలను అరికట్టాల్సిన పోలీసుల చేతుల్ని అధికార మదంతో కట్టేసిన మీరు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పోలీసులు మీ అసాంఘిక కార్యక్రమాలకు వత్తాసు పలికితే మంచివారు లేకపోతే దుర్మార్గులా అని ప్రశ్నించారు. మీ అరాచకాలను టీడీపీ జనసేన శ్రేణులు ప్రతిఘటిస్తే పోలీసుల చేతకానితనంగా మీరు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎన్నికలకు ముందు వై నాట్ 175 అంటూ డాంబికాలు పోయిన వైసీపీ నేతల నోటివెంట బేలతనం మాటలు వింటుంటే రానున్న ఓటమి కళ్ళముందే కదలాడుతుందని ఎద్దేవా చేశారు. ఫలితాలు రాకముందే వైసీపీ నేతలు కాడివదిలేయటంతో వైసీపీ క్యాడర్ మొత్తం నిరాశానిస్పృహల్లో మునిగిపోయిందన్నారు. జూన్ నాలుగు తరువాత ప్రజల ఆశీస్సులతో రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయని ఆళ్ళ హరి అన్నారు.

## ఓటు ద్వారా ప్రజలు చైతన్యం చాటారు



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: రాష్ట్రంలో రాక్షస పాలన అంత మొందించాలని, భావిభవిష్యత్తు బంగారు మయం కావాలని, కూటమి పాలన రావాలని ఆశించి సూదీర ప్రాంతాల నుంచి వచ్చి తమ అమూల్యమైన ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలియచేసిన జనసేన సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ పరిశీలకులు పెంటేల బాలాజి. మంగళవారం తన కార్యాలయంలో బాలాజి విలేకర్ల తో మాట్లాడారు. ఓటర్లలో చైతన్యం వెల్లువెత్తడం, ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలు తెరిచే సమయానికే ఓటర్లు బారులు తీరడం. గంటల తరబడి ఓపికగా క్యూలైన్లలో నిలబడి ఉత్సాహంగా ఓటేయడం. రాత్రి 10 గంటల సమయానికి కూడా అనేక చోట్ల పెద్ద క్యూలు ఉండటం. యువత పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం. ఇతర రాష్ట్రాల నుంచి ఆరు లక్షలకుపైగా ఓటర్లు తరలి రావడం వంటి పరిణామాలు రానున్న కూటమి ప్రభుత్వానికి భారీ విజయాన్ని సాధించి పెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉద్యోగులు పోస్టల్ ఓటింగ్ ద్వారా ఇదే తరహ చైతన్యాన్ని ప్రదర్శించారని గుర్తు చేశారు. ప్రభుత్వంపై ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకత, ఉద్యోగాలు, ఉపాధిలేక యువత తీవ్ర నిస్పృహలో ఉండటం, ఉద్యోగ, వ్యాపార వర్గాల్లో ప్రభుత్వంపై గూడుకట్టుకున్న అసంతృప్తి వంటివి కూటమి విజయానికి దోహదపడనున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఓటేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తి చాటిచెప్పారని తెలిపారు ప్రజలు అభివృద్ధి సంక్షేమాన్ని కోరుతున్నారని దీని ద్వారా తేటతెల్లమైందని వ్యాఖ్యానించారు. వైసీపీ ఆరాచక శక్తుల వికృత క్రీడ. రాష్ట్రం ఆరాచక శక్తులకు రాజ్యంగా మారిందని, ఎన్నికల సమయంలో కొనసాగిన భారీ హింసతో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని బాలాజి మండి పడ్డారు. ఎన్నికల వేళ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా దౌర్జన్యకాండకు పాల్పడిందని విమర్శించారు. ఐదేళ్లపాటు దాడులు, ప్రశ్నించిన వారిపై కేసులు, ఎన్నో అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన వైసీపీ. రక్తదాహం ఇంకా తీరలేదన్నట్లు ఎన్నికల్లో మరింత పెట్రేగిపోయిందన్నారు. తెనాలి, మాచర్ల, అనంతపురం, నరసరావుపేట ప్రాంతాల్లో జరిగిన ఘటనలకు బాధ్యులైన వారిని వెంటనే గృహనిర్బంధంలోకి తీసుకోవాలని, వారిపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా స్వయంగా ఆదేశించిన విషయాన్ని గమనిస్తే పరిస్తితి ఎంతగా అదుపుతప్పిందో అర్ధమౌతుందన్నారు. అరాచక పాలనతో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న వైసీసీ. మళ్లీ పీఠమెక్కేందుకు అడ్డదారులనే ఎంచుకుందని, పచ్చనోటు. దొంగ ఓటు. మద్యం ప్రవాహం. ఇతరత్రా తాయిలాలతో అధికార పార్టీ ప్రలోభాల వల విసిరినా. ఓటు ద్వారా ప్రజలు చైతన్యం చాటారని వివరించారు.